క్లుప్తంగా

పోషకాహారంతోనే ఆరోగ్యం



గుడ్లు అందజేస్తున్న దృశ్యం

ఏన్కూరు: పోషకాహారంతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకటమ్మ, రేఖాబాయిలు తెలిపారు. మండలంలోని సూర్యతండ, ఏన్కూరు అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పాలు, గుడ్డు తదితర పోషకాహారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

తల్లాడ: తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు సోమవారం శంకుస్థాపన చేశారు. టీడీపీ తల్లాడ మండలాధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వర్లు విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాయల రాము, పరుచూరి సురేష్, సరికొండ శ్రీనివాసరాజు, కృష్ణ, కిషోర్ పాల్గొన్నారు.

డీఏవీ స్కూల్‌లో వేదిక్ మ్యాథ్స్ వర్క్‌షాప్

సత్తుపల్లి: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి డీఏవీ పాఠశాలలో సోమవారం మాథ్స్ ఎగ్జిబిషన్, వేదిక్ మ్యాథ్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ బి.సాయికిరణ్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే, గణితం మోడళ్లను ప్రదర్శించగా సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సీహెచ్.వి జయ్‌కుమార్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ చిదానంద్ బి.పనేగావ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి పాటుపడాలి



ఎంపీపీ మధుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీఓ రమాదేవి

కొణిజర్ల: నూతన సంవత్సరంలో కొణిజర్ల మండల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ గోసు మధు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆర్ రమాదేవి నేతృత్వంలో మండల పరిషత్ సిబ్బంది ఎంపీపీ మధును మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పుల్లయ్య, శ్రీనివాసరావు, సురేష్, ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చింతకాని: మండలంలోని మత్కేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక శాసనసభ్యుడు మల్లు భట్టివిక్రమార్క సిఫారుసుతో మంజూరైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.6.50 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొండలరావు, ఎంపీటీసీ సభ్యులు భాగ్యలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి, నాగార్జున్, గోవిందరావు, కోటేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

ముదిగొండ: ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంసెట్, నీట్, జేఈఈ తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. రెండు నెలల పాటు విద్యార్థులకు కళాశాలలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ తరగతుల కోఆర్డినేటర్ వెంకన్న, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కట్టాకు ఘన నివాళి

కల్లూరు రూరల్: మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య ప్రథమ వర్ధంతిని కల్లూరు మండలంలోని పోచారం గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా సీనియర్ నాయకుడు కోటయ్య, భాస్కర్‌రావు, కట్టగాంధీ, వీరవెల్లి రఘు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, పోచారం సొసైటీ అధ్యక్షుడు అంజయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి వేడుకలు

- హరినామస్మరణతో మార్మోగిన దేవాలయాలు
- ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు వెళ్లి ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు లైన్లలో నిలబడి వైకుంఠవాసున్ని దర్శించుకున్నారు. అనంతరం స్వామివార్లను మేళతాళాలతో ఊరేగించారు. ఆలయ అర్చకులు ముక్కోటి ఏకాదశి ప్రాధాన్యత, విశేషతను భక్తులకు వివరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా పలువురు నిర్వహించిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి గీతాజ్ఞానమందిరంలో.. స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



వైరా: పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి



మధిర: శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో..



సత్తుపల్లి: శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దంపతులు



చింతకాని: మత్కేపల్లిలో స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు



ముదిగొండ: ముత్తారంలో.. దర్శనమిస్తున్న సీతారామచంద్రస్వామి



సత్తుపల్లిరూరల్: తుంబూరు కోటలో..



తల్లాడలో.. దర్శనమిస్తున్న స్వామివారు



కారేపల్లి: సంతగుడిలో..



ఏన్కూరు: లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో..



ఎర్రుపాలెం: లక్ష్మీపురంలో కోదండరాములోరిని దర్శనం చేసుకుంటున్న భక్తులు



వైరారూరల్: గన్నవరం కోదండ రామాలయంలో..



కల్లూరు: స్వామివారిని గరుడ వాహనంపై ఊరేగిస్తున్న దృశ్యం



కొణిజర్ల: కోదండరామాలయంలో..

శ్రీగోదాదేవి అనుగ్రహం పొందండి



భక్తులకు ఉపదేశం చేస్తున్న రామకృష్ణమాచార్య

సత్తుపల్లిటౌన్: తిరుప్పావై ప్రవచనాలను ఆచరిస్తూ శ్రీగోదాదేవి అమ్మవారి అనుగ్రహాన్ని పొంది స్వామిని సేవించాలని ప్రముఖ ప్రవచన కర్త శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య అన్నారు. పట్టణంలోని శ్రీపార్థసారథిస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి 108 కళశాలతో క్షీరాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషాచార్యులు, చైతన్యస్వామి, సాయికిరణ్‌స్వామి, గుడివాడ వెంకటేశ్వరరావు, వెంకటనర్సయ్య, పురుషోత్తం, రాజా, శంకర్‌రావు, రాఘవయ్య, గుర్నాధరం, బాల లీలాకృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంపీపీ బీరవెల్లి రఘు

కల్లూరురూరల్: మండలంలోని యజ్ఞనారాయణపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, ఎంపీపీ బీరవెల్లి రఘు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసీలు ఇచ్చినా పాఠశాలకు రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు స్కూల్ నుంచి సమాచారం అందించారు.

చెన్నూరు ప్రభుత్వ దవఖానాను ..

చెన్నూరు వైద్యశాలలో వైద్యులు లేక రోగులు తీవ్ర ఇబ్బందిపడుతున్న విషయాన్ని ఎంపీపీ రోగులకు అడిగితెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామసర్పంచ్ రావిసూర్యనారాయణ, మురళి, గోపాల్‌రావు, కిషోర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పాదచారుడిని ఢీకొట్టిన వాహనదారుడు

– నలుగురికి గాయాలు

పెనుబల్లి : పాదచారుడిని ద్విచక్రవాహన దారుడు ఢీకొట్టిన ఘటనలో తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వీఎం బంజర్‌కు చెందిన పల్లపోతుల రామకృష్ణారావు సోమవారం కొత్తగూడెం జాతీయ రహదారి దాటి నడుస్తూ వెళ్తుండగా రింగ్ సెంటర్ నుండి కొత్తగూడెం రోడ్డు వెళ్తున్న ద్విచక్రవాహనదారుడు తేజావత్ ఈశ్వర్ ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అలాగే, ద్విచక్రవాహనంపై కూర్చున్న మరో ఇద్దరు గోపి, మోహన్‌కు కూడా స్వల్పగాయాలు కాగా, రామకృష్ణారావును విజయవాడకు, ఈశ్వర్‌ను ఖమ్మంకు తరలించారు.

కాకర్లపల్లి వద్ద ఒకరికి..

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లి సమీపాన ద్విచక్రవాహనం, కారు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బుగ్గపాడుకు చెందని చల్లారి గుంటూరు ద్విచక్రవాహనంపై సోమవారం సత్తుపల్లి వెళ్తుండగా, కాకర్లపల్లి–రుద్రాక్షపల్లి మధ్య ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో గుంటూరుకు తీవ్ర గాయాలు కాగా సత్తుపల్లిలో ప్రాథమిక చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు.

వాసవీక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సత్తుపల్లిటౌన్: వాసవీక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం సత్తుపల్లిలోని కిరణమార్ట్ కల్యాణ మండపంలో నిర్వహించారు. 2023 సంవత్సరం వాసవీక్లబ్ అధ్యక్షుడిగా పోకూరి కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గుడిమెట్ల ప్రసాద్, కోశాధికారిగా వనమా నరేష్‌లతో కార్యవర్గ సభ్యులతో అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు తిరువీధి వేణుగోపాల్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ డి.వెంకటేశ్వరరావు, గంగిశెట్టి జగదీష్‌కుమార్, శివకుమార్, మల్లికార్జున్‌రావు, రాజ, శ్రీనివాసరావు, పురుషోత్తమరావు, రాంబాబు, శ్రీధర్, సత్యనారాయణ, వనమా వాసు, లక్ష్మీనారాయణ, అంకమరాజు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సునీల్

బోనకల్: ఈ నెల 11న బెంగుళూరులో జరిగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ కోరారు. మండలంలోని చిరునోముల గ్రామంలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నూతన నిర్మాణ కమిటీలతో ఎస్సీ వర్గీకరణకు ప్రత్యక్ష యుద్ధం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్పీ ఇన్‌చార్జ్ కోట హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ మందా అశోక్, తాటికొండ వెంకటరత్నం, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న సత్తుపల్లి ఎంవీఐ వెంకటపుల్లయ్య

కల్లూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సత్తుపల్లి మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య పేర్కొన్నారు. ప్రకృతి హరిత దీక్ష 97వ రోజు కార్యక్రమంలో భాగంగా కల్లూరు కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలోని వెంకటేశ్వరస్వామివారి దేవాలయం ఆవరణలో కదంబ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ సివిల్ ఇంజనీర్ కొడాలి రఘునాథబాబు, ఆటోమొబైల్స్ జేఈ అప్పారావు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణరెడ్డి, ఎంవీఐ పుల్లయ్య కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, శ్రీ రఘురామ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



మధిర: కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

మధిర/చింతకాని/ఎర్రుపాలెం: అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని మధిర మున్సిపల్ కౌన్సిలర్ కోనా ధనికుమార్, చింతకాని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నాగార్జున్‌లు పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను మధిర టౌన్, రూరల్ పోలీసులు, చింతకాని, ఎర్రుపాలెం పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. ఇప్పటికైనా సర్పంచ్‌లకు రావాల్సిన నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పంచాయతీ నిధులను వెంటనే విడుదల చేయాలి



మాట్లాడుతున్న అంబటి వెంకటేశ్వరరావు

చింతకాని: గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మత్కేపల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీల నిధుల పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా టీపీసీసీ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించే ధర్నాకు వెళ్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయటం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని లేదంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు గోవిందరావు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నాగార్జున్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన వైద్యులు

వైరా పీహెచ్‌సీ వైద్యాధికారిగా ఉదయలక్ష్మి..



డాక్టర్ ఉదయలక్ష్మి

వైరా: వైరా పీహెచ్‌సీ వైద్యాధికారిగా డాక్టర్ తాతా ఉదయలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పీహెచ్‌సీ వైద్యురాలిగా పని చేసిన ఉదయలక్ష్మి బదిలీపై వైరాకు వచ్చారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సిబ్బంది ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు.

మాటూరుపేట పీహెచ్‌సీ వైద్యాధికారిగా వీరబాబు..



డాక్టర్ వీరబాబు

మధిర: మండలంలోని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా హెచ్.వీరబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన్ని ఆయుర్వేద వైద్యాధికారి పాతూరి శ్రీనివాసరావు, ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం రోగులకు వైద్య సేవలు అందించారు.

బోనకల్ పీహెచ్‌సీ వైద్యాధికారిగా స్రవంతి..



డాక్టర్ స్రవంతి

బోనకల్: బోనకల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిగా స్రవంతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కామేపల్లిలో కాంట్రాక్ట్ వైద్యాధికారిగా పనిచేసిన స్రవంతి రెగ్యూలర్ వైద్యాధికారిగా స్రవంతి నియమితులయ్యారు.

తల్లాడ పీహెచ్‌సీ వైద్యులుగా అల్తాఫ్, రత్న మనోహర్..

తల్లాడ: తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు అల్తాఫ్, రత్న మనోహర్ సోమవారం విధుల్లో చేరారు. ఏన్కూరు పీహెచ్‌సీలో పని చేసిన అల్తాఫ్, ఖమ్మం అర్బన్ హెల్త్ సెంటర్‌లో పని చేసిన రత్న మనోహర్ తల్లాడ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్‌లుగా బాధ్యతలు చేపట్టారు.

ఏన్కూరు పీహెచ్‌సీ వైద్యాధికారులుగా రాములు, మౌనికలు..



డాక్టర్లు రాములు, మౌనిక

ఏన్కూరు: స్థానిక ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో వైద్యులు బి.రాములు, ఆర్.మౌనికలు సోమవారం విధుల్లో చేరారు. మంచుకొండలో పని చేస్తున్న ఆర్.మౌనిక, ముదిగొండలో పని చేస్తున్న బి.రాములు బదిలీపై ఏన్కూరు ఆరోగ్య కేంద్రానికి వచ్చారు.

కారేపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గా సురేష్..



మెడికల్ ఆఫీసర్‌గా భూక్యా సురేష్

కారేపల్లి: కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్‌గా భూక్యా సురేష్ బాధ్యతలు చేపట్టారు. సెకండ్ మెడికల్ ఆఫీసర్‌గా టి.శ్రేష్టను నియమించారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్‌గా పనిచేసిన హనుమంతరావు మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి బదిలీ అయ్యారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



సత్తుపల్లిరూరల్: క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఏసీపీ ఎస్.వెంకటేష్

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో సోమవారం కౌన్సిలర్ అరిగె రజిని, బీఆర్‌ఎస్ పార్టీ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక లడక బజారులో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామశర్మ, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, శేషగిరి, మల్లిఖార్జునరావు, అహమ్మద్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

సత్తుపల్లిరూరల్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం కల్లూరు ఏసీపీ ఎస్.వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఏసీపీ ఎస్.వెంకటేష్‌ను శాలువాతో సన్మానించి మహాత్మజ్యోతిరావు పూలే చిత్రపటాన్ని బహూకరించారు. అదే విధంగా ఆర్డీఓ సూర్యనారాయణ, విద్యుత్‌శాఖ ఏడీ యాదగిరిలకు కూడా జ్యోతిరావుపూలే చిత్రపటాలను అందించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మరీదు ప్రసాద్, రంగారావు, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మండలాధ్యక్షులు నాగేశ్వరరావు, వెంకటరాజు, కమలాకర్, పుల్లారావు, కృష్ణ, వెంకటాచారి, శ్రీను పాల్గొన్నారు.

జీఎంపీఎస్ ఆధ్వర్యంలో..

పెనుబల్లి: గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను వియంబంజర్ సప్తపది ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షుడు కాసాని ఐలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో తిరుపతిరావు, వెంకటేశ్వర్లు, జగదీష్, లింగయ్య, శివశంకర్, సూర్యనారాయణ, నరసింహారావు, శ్రీనివాసరావు, నాగరాజు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.